# గొప్పవారితో గుసగుసలు

## కీ॥ శే॥ శ్రీ వారణాసి శ్రీనివాసరావు

శ్రీ వారణాసి శ్రీనివాసరావుగారు బందరులో చాల కాలము హైస్కూలు ప్రధానోపాధ్యాయులుగాను, హిందుకళాశాల సంస్థాపనానంతరము కళాశాల మొదటి ప్రిన్సిపాలుగాను, ఉద్యోగం చేసి, పేరెన్నికగన వారు. ఆయన ఏలూరులోచదువుకొనే రోజులలో ప్రధానోపాధ్యాయులుగాఉన్న, జ్ఞానముత్తు మొదలైన ఆకాలపు ప్రసిద్ధ ప్రధానోపాధ్యాయులఆదర్శపథాలలో నడిచారు అప్పటి కొందరిప్రధానోపాధ్యాయులకు, కేవలం బడినాల్గు గోడల మధ్య విద్యార్థులపై శిక్షణాధికార ఆధిక్యతమాత్రమేకాకుండా, తమ వద్ద ఒకసారి విద్యార్థిగా ప్రవేశించిన వారందరి ప్రేమాదరణ బాంధవ్యాలూ, ఊరి పెద్దలకు పెద్దగా పలుకుబడీ, విద్యాధిక్య గౌరవమూ, ఉత్తమ విద్యాశిక్షకులుగా దేశమంతటా ఆదరాభిమాన గౌరవాలు ఉండేవి అల్లాంటి వారిలో శ్రీనివాసరావుగారు తమసాటి ప్రధానోపాధ్యాయులలో ప్రప్రథములుగా పేరెన్నికగన్న వారు

శ్రీవారణాసి శ్రీనివాసరావుగారికి, ఆంధ్ర, ఆంగ్లసాహిత్యముల రెంటిలోనూ, అసాధారణపరిచయ మున్నది చరిత్ర అభిమానవిద్య ఆ చారిత్రిక దృక్పథంతోనే సాహిత్యంలో కృషిచేసి, కవిత్వంలో, రాజకీయాలలో, ప్రభుతా స్థానాల్లో కీర్తిగడించిన పూర్వ మహాపురుషుల చరిత్రాంశములనుసేకరించుకొని, ఆయా సంఘటనలకు, అవస్థలకు తగిన మానసిక స్థితుల నూహించి, వారిని యథార్థ పురుషులుగా మనలోవారిగా, మనతో సంభాషిస్తూ తమ నిజచరిత్రను చెప్పుకొంటూన్నవారిగా, ఈ గుసగుసలలో చక్కగా చిత్రించారు

గొప్పవాండ్లతో గుసగుస లాడాలి ఈపని నిదివర కెవ్వరూచేయలా దానికి మనమాడగలమా, అబ్బో! వాండ్లంతా గొప్పవాళ్లే అనుకోవడమే కారణ మనుకుంటా అట్లాటి భయం మనకెక్కడా యెన్నడూ లేదని మన ల్నెరుగున్నవాండ్లందరికీ తెలుసు అట్లాటి పనిచేయడానికి ధైర్య స్థైర్యాలతోబాటు కొంతమొండి తన ముండాలి సరే, కాబట్టి వ్రాద్దాం

దీనికి శైలేది? పెద్దవాండ్ల విషయంగాబట్టి పెద్దెత్తుశైలి—ఏపద్యాలో, దేవభాషాభూయిష్ఠమై సమాసాలతో గులికే ఆంధ్రవచనమో అయితే బాగుండదా అనివిచారించా కొన్నాళ్లు చివర కనుకున్నాను, వద్దు వద్దు

శా "వాసోనిగ్రహ, మెన్న రా కలియు నీ
 ర్వట్టుగ్ గణింప, ర్దలల్
మాసెంగా యన, రంగము ల్బడలినం
 బాటింప, రట్లుండ నీ
ఆసాయంబును నానిశాత్యయమునన్
 నామ్నాయము ల్గోల్పుచో,
నాసీనప్రచలాయితంబయినలే
 దాహా వితర్కింపగన్"

అన్నపట్టుదల—ఆమ్నాయాలు, శాస్త్రాలు గ్రోల్పడంలో అట్లావుండనీండి, వట్టి మామూలు పుస్తకాలు చదవడంలోగూడా యీనాడు లేదే అది ప్రొద్దున లేచినప్పటినుండి సాయంత్ర మైదున్నరదాకా, కాలేజి క్లాసువేళవినా, చదివి చదివి, విక్టోరియాహాస్టల్ నుంచి యెత్తిన పరగు బీచిరోడ్డుమీద అరగంటసాగించి వచ్చి, మళ్లీ పుస్తకాలు నిద్రపట్టిందాకా చదివే పట్టుదల, శౌరి రామమూర్తిగారే ఆఖరుమాటు ప్రదర్శించారు ఇప్పటి మన ఆంధ్రవిద్యార్థుల ఖత్తు వేరే నిద్ర లేవగానే అద్దంచూచుకుని తలదువ్వుకోవడం, తర్వాత ముఖావర్జనం, అటుపైన కాఫీహోటల్ ప్రయాణం. పిమ్మట సిగరెట్టు సేవనం, వార్తాపత్రికాచర్చ కబుర్లు అయేటప్పటికి భోజనసమయం, పిమ్మట స్కూల్లో కాలేజో, సాయంత్రం మళ్లీ కాఫీహోటలు, సినీమా, దరిమిలా భోజనం, ప్రసంగ కాలక్షేపం, చివరకు నిద్ర తోసరిపోతుందే! పోనీ, పెద్దవాండ్లసంగతి చూద్దామా అంటే, ప్రొద్దున్నే కాఫీహోటల్ని కాగానే సంసార తాపత్రయం, ఆపైన యేదో తగ్గపని, సాయంత్రం ఆ పనిలో పైవాండ్లను క్రిందివాండ్లను విమర్శించడం, కింది కొచ్చి దిక్కుమాలినలేమిడి వల్ల నింట్లో వాండ్లతో తర్జనభర్జనాలు ఇట్లా వుండే పెద్దెత్తు శైలిని చదివే యోగ్యత మన వాండ్లకిప్పుడు నశించిందా అనిపించి వట్టి పెద్ద మనుష్య లామోదించే వ్యావహారికమే తగిందని దానినే వాడ నిశ్చయించుకున్నా

శైలిమాటదైతే యిక గొప్పవాండ్లతో గుసగుస లేమిటో కొంచెం చర్చించాలి గొప్పవాండ్లంటే యెవరు, ఎవరి- గొప్పవాళ్లు, ఎందులోగొప్పవాళ్లు, ఎప్పటిగొప్పవాళ్ళు? ఇది పైకి కనబడేంత తేలికవిషయంగాదు దీనికి తగిన సమాధానం దొరకడానికి అసలు గొప్పతనాన్ని స్ఫుటంచేస్తే మంచిది గొప్పతనమంటే జాతిమత విషయమా, ఐశ్వర్యవిషయమా, ఒడ్డుపొడుగు విషయమా, ఖద్దరుధారణ విషయమా, స్త్రీ విషయమా, పురుష విషయమా? జాతి మత విషయమైతే నీళ్ళబ్రాహ్మణుడు, వంటబ్రాహ్మణుడు గొప్పవాండ్లే ఐశ్వర్యవిషయమైతే నిరక్షరకుక్షులైన బంగారుపిచ్చుకలంతా గొప్పవాండ్లే ఖద్దరుధారణవిషయమైతే ఖద్దరు కట్టుకొని లాల్చి తొడుక్కుని, గాంధిటోపీపెట్టి కొంతకాలం జైల్లో వుండివచ్చినవాండ్లంతా గొప్పవాండ్లే, ఒడ్డుపొడుగు విషయమైతే ఆరేడడుగుల గేడికొంగలు క్వాడ్రుపుల్ షెడ్డెనులందరూ గొప్పవాండ్లే స్త్రీ విషయమైతే వంశాల్ను నిలిపేటందుకో, ఊసుబోకో యిండ్లను దామరతంపరు చేసే, అమ్మలక్కలంతా గొప్పవాండ్లే ఇక పురుషవిషయమైతే 'మేము మగాళ్లం, ఆడాళ్లంతా మాచెప్పులక్రింద, తేళ్ల కుమ్మలేపడుండా' లని మీసాలు మెలిపెట్టే పశుప్రాయు లందరూ గొప్పవాండ్లే. అసలీ విమర్శ యెందుకంటే పై తరగతుల వారంతా గొప్పవాండ్లను కుంటారు వాండ్ల నితర్లు కొందరట్టివాళ్లగా పరిగణిస్తారు ఒక్క ఉదాహరణంచూడండి ఖద్దరుధారణం కాంగ్రెసులో జేరి ఖద్దరు ధరించే వారంతా కాంగ్రెసు ప్రభుత్వంరాగానే యెట్లాఉన్నారో చూడండి? వారిలో ఇంగితజ్ఞులతప్ప మిగతా వారిని పట్టపగ్గాలున్నాయేమో చూడండి నేనీ మధ్యవిన్నా, కాంగ్రెసునాయకులలో నొకడుగా నెన్నుకోదగ్గవాడో, ఎన్నుకునేవాడో మొన్న నీమధ్య జరిగిన యెన్నికల మీటింగుల్లో ఒక దాన్లో నన్నాడట 'ఈ కలెక్టర్లు, అధికార్లూ అంతా రేపు నాకు నౌకర్లవుతారు నేను కాకి చేత కబురుచేస్తే పరుగెత్తుకొస్తారు' అని చూచారా యెట్లావుందో? ఆ వ్యక్తి తానొకగొప్పవాణ్ణనుకున్నాడా లేదా? ఆయన మాట లామోదించిన చిల్లరమొల్లర వాండ్లంతా ఆయన అపరగాంధీ అనుకున్నారా లేదా? ఈ ఉదాహరణంతో పై విమర్శ ధర్మమే అనుపిస్తుంది అయితే గొప్పతన మంటే యేమిటి అనేది చర్చకు వచ్చింది గొప్పతన మంటే గొప్పతనమే అందరికి గొప్పవాండ్లుగా నుండడమే, ఎక్కడనైనాగొప్పవాం డ్లనుపించుకోవడమే ఎప్పుడైనా గొప్పవాండ్లని అందరు అంగీకరించడమే అట్లాంటి వాం డ్లుంటారా అబ్బా! అనుకోనక్కరలా లేరూ, రాముల వారు, పాండవులు, కలికాలంలోమటు కెందరు లేరు? ఈ పిదపకాలంలోగూడా లేరూ, గాంధీగారు?

అట్లాటివారు గొప్పవాండ్లు అయితే వారితో గుసగుస లేమిటే,అని కొంచె మాలోచిస్తే గుసగుసల్లోనున్న మజా ఉపన్యాసాల్లో లేదు వాళ్లో ఎవ రే మనకుంటారోనని మనస్సును కుంచించి కాలక్షేపం చెయ్యాలి గుసగుసల్లో చక్కగా కడుపులో మాట మాట్లాడొచ్చు, పరస్పరం ఒకరి మనస్సులో నొకరు దూరొచ్చు, ఎట్టి రహస్యమైనా చెప్పవచ్చు ఎంతసేపైనా ప్రసంగించవచ్చు ఈ సారస్యం పూర్తిగా ఎరుగున్నవానివలె పింగళి సూరన్నగారు తమ కళాపూర్ణోదయంలో భర్తనోట భార్యతో—

ఉ॥ . .
 శ్రమబొందినారు కా
బోలును పోదునా నిదుర
 బోయెద రాయని కప్పురంపుదాం
బూలముతా విభుగ్గరని
 ముంచుకొనన్ జెవిదండ వల్కినన్

అనిపించాడు. ఈ విషయం శృంగారానుభవమున్న రసికు లందరకూ విశదమే అందుకని గుసగుస లన్నా ఇందులో రాబోయే రకరకాల గొప్పవాండ్లతోనేను గుసగుసలాడుతా ఏమీ దాచకుండా దాచుకోకుండా మాట్లాడుతా చూడండి

అయితే ముం దేరకపు గొప్పవాండ్లనా అని కొంతవరకు సందేహించా చివర కనుకున్నా, గ్రంథరచన భాషాప్రాపంచకవిషయంకదా ముందు కవులతో (పద్యకవులు, వచనకవులు కూడాను) సాగిద్దామని కాబట్టి ముందా మహనీయులు వస్తారు

---

## మత్తవిలాసము

(12-వ పేజీ తరువాయి)

పరుగుగెత్తుతాడు తర్వాత కేకలు నలుగురూ పిచ్చివానిని అడ్డగిస్తారు ఇది కపాలము కాదు, బంగారుగిన్నె అంటాడు వాడు వీడు పిచ్చివానిలా గున్నాడు అన్నాడు భిక్షువు

"నేను చాలాసార్లు పిచ్చివాడు అనేమాట వింటూ ఉంటాను ఈ కపాలము తీసుకొని నాకు పిచ్చివాణ్ణి చూపించు" అని ఉన్మత్తుడు కపాలము కపాలికి ఇస్తాడు "పిచ్చివాడు ఇప్పుడే ఆ గోడచాటు అయినాడు" అని కపాలి చెప్పేసరికి "కృతకృత్యుడను" అంటూ ఉన్మత్తుడు పరుగెత్తుతాడు ఆవైపు

ప్రహసనములో పిచ్చివాని ఆకారప్రకారాలు, వానిచేష్టలు, మాటలూ సముచితముగా ఉన్నవి వెర్రికి వెయ్యివిధా లన్నట్టు, వాడివిధానము వివిధముగా కవి వర్ణించాడు

అనంతరము కపాలి కపాలాన్ని రొమ్మున జేర్చుకొని,

"నే నఖండతపం బొనర్చితి
 నిక్కువంబ, మహేశ్వరుం
డానతప్రియయు డిచ్చ మెచ్చి నహో,
 మహాద్భుత భక్తికిన్
కానరాక యెటో చనెన్, గద
 కష్టు డున్మదు డహ్హహో!
ప్రాణతుల్యము, నేను మాయె
 కపాలమా, నిను గాంచినన్"

అని గానము చేస్తాడు

అంతట పాశుపతుడు "మిత్రులకు ఆనందము కలిగింది, కాబట్టి నాకూ ఆనందమే పూర్వస్థలీనివాసి అయిన ఈశ్వరుని ధూపధూమవేళకు వెళ్లి, భగవంతుని దర్శనము చేస్తాను —

"పెద్దతడవు మీకు నిద్దరకును నేడు
 తారసిల్లినట్టి వైర మిదియు
ప్రీతిరూపమై కిరాతార్జునులకు
 బోలె శాశ్వతిమగ బొలుచు గాక!"

అని నిష్క్రమించినాడు

తన అపరాధము క్షమించ వలసిం దని కపాలి శాక్యభిక్షువును వేడుకొంటాడు భరతవాక్యముతో ప్రహసనము పూర్తి అయింది

### ౪

మూలగ్రంథములో యవనికాపాతము మాట లేదు కాని ఈ ప్రహసనాన్ని నాలుగు రంగాలుగా విభజింపవచ్చును కపాలి, సోమదేవ పానశాలకు బయలుదేరేవరకూ మొదటిరంగము కపాలముకోసము వాళ్లు కాంచీపురములో తిరగడము రెండోరంగము ఉన్మత్తకుడు ప్రవేశించేదాకా మూడోరంగము శేషించినది నాలుగోరంగము దీన్ని ప్రదర్శించేపక్షములో మూడుపర్యాయములు మధ్యలో తెరదింపితే చాలును

క్రీ శ ఏడవశతాబ్దిలో దక్షిణాపథములో బౌద్ధ కాపాలిక పాశుపత మతములవారి హేయప్రవర్తనలు మత్తవిలాసంలో సూచిత మయినవి ఆ మతాలకు కొంత అవినీతి కలిగి ఉంటుంది.

సందర్భానుసారముగా ప్రహసనకర్త ఉపనిషత్తులను మహాభారతమును ఉద్ఘాటన చేసినాడు కాంచీపుర వైభవవర్ణన మున్నది బ్రాహ్మణులను, రాజకులికులను, ప్రశంస చేసినాడు ధనదాసశ్రేష్ఠి రాజవిహార మనేపేరుతో బౌద్ధులకు విహారము కట్టించినట్టు సూచన ఉన్నది ఏకామ్రము, పూర్వస్థలీ నివాసి అయిన ఈశ్వరుడూ ఉన్నట్టు వ్యక్తమౌతుంది మహేంద్రవిక్రమవర్మ శైవు డయినప్పటికీ, బౌద్ధుల సిద్ధాంతాలను గ్రహించినట్టు తోస్తుంది సామాన్యముగా ప్రహసనాలలో ఉండే గ్రామ్యత్వము పరిహరించి దీన్ని నిపుణముగా నిర్వహించినాడు రచయిత కపాలిసంభాషణలో సంస్కృత సమాసములు దొర్లినవి మహేంద్రవర్మ ప్రాకృతాలు బాగా అభ్యసించి వాడినాడు భాసుని ప్రభావము ఇతనిమీద పడినట్టు స్పష్టము

చౌర్యాచార్యుడైన కర్పటుని ప్రశంస ఇందులో కనబడుతున్నది ఇతర నాటకాలలో కూడా కర్పటుని చోరులు గురువుగా ఎంచుతారు

'పేయా సుర్యా ప్రియతమాముఖ మీక్షితవ్యం' అనేవృత్తము భాసవిరచితమని యశస్తిలక చంపువులో సోమదేవసూరి ఉద్ఘాటించినాడు సోమదేవసూరి క్రీ శ 960 ప్రాంతాలలో వాడు మహేంద్రవర్మ ఇంతగ్రంథమూ, ఇన్నివృత్తాలూ రచించి, ఒక్క శ్లోకము భాసుని రచనములోనుంచి సంగ్రహించినా డనడము సరసము కాదు అయితే ఆ ఘట్టములో తన పద్యముకంటె భాసకవీంద్రుని పద్యమే బాగుండడముచేత గౌరవముగ్ధుడై, వర్మ దానినే యథాతథముగా తనకృతిలో ఉపయోగించినా డేమో!

మత్తవిలాసములోనూ, భగవదజ్జుకములోనూ కొన్ని పక్తులు సమానముగా కనబడతవి రెండింటిలోనూ బౌద్ధుల హేళన ఉన్నది ఈ రెండు ప్రహసనాలపేర్లూ మహేంద్రవర్మ చెక్కించిన మామండూరు శిలాశాసనములో ఉన్నవి అందుచేత ఇవి యించుమించుగా సమకాలికము లనవచ్చును

(ఇందులో ఉదాహరించిన తెలుగుపద్యాలు బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిలవారు అనువదించిన గ్రంథములోవి)